జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

సోమవారం | 28-7-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 408 పేజీలు: 4 వెల : రూ.7

# రైతు శ్రేయస్సే.. ప్రభుత్వ ధ్యేయం





* రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
* పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి
* గరీబుల గెడ్డకు జలహారతి, నీరు విడుదల

సంతబొమ్మాళి, జూలై 27 (వార్త): రైతు శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆదివారం సంతబొమ్మాళి మండలం వడ్డివాడ, జొన్నల పాడు గ్రామాలలో పర్యటించారు. జొన్నల పాడు గ్రామ దేవత గుడి నుంచి స్మశాన వాటికకు అంచనా వ్యయం రూ.29 లక్షలు, రూ.18 లక్షలతో సిమెంట్ రోడ్లు , కాలువల నిర్మాణానికి రూ .20 లక్షలతో నిర్మించిన అంతర్గత రోడ్లు, కాలువలు, ఎం.పి.పి.స్కూల్ నుండి బూర్ల కొండ వరకు రూ.73 లక్షలతో నిర్మించిన రోడ్లు, కాలువలను,వడ్డివాడ గరీబుల గడ్డపై గల క్రాస్ రెగ్యులేటరీ మరమ్మత్తులు, కాకరాపల్లి ఆధునీకరణ పనులను ప్రారంభించారు.వడ్డివాడ గ్రామంలో వాటర్ ట్యాంక్ నుండి రైస్ మిల్లు వరకూ రూ.25 లక్షలతో, జొన్నలపాడు గ్రామంలో అంచనా వ్యయం రూ.100 లక్షలతో, రోడ్లు, మురుగు కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతీ అడుగు ప్రజాస్రేయస్సే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయని, ఆర్థిక వ్యవస్థకి గండి పడిందని, ఇటువంటి పరిస్థితులలో ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నిరంతరాయంగా శ్రమిస్తున్నారన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా పాలన సాగిస్తూ ఆర్థిక వ్యవస్థను తిరిగి పట్టాలెక్కిస్తున్నారన్నారు. ఓవైపు ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ దిశగా ఆలోచన చేస్తూ మరోవైపు పరిశ్రమలు నెలకొల్పి నూతన పెట్టుబడులను తీసుకొచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని తెలిపారు. సూపర్ సిక్స్ లో భాగంగా మహిళలకు దీపం పథకం, తల్లికి వందనం పథకాలను ఇప్పటికే అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను శత శాతం అమలు చేశారని, వచ్చే ఆగస్టు నెలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, త్వరలోనే రైతులకు అన్నదాత సుఖీభవ పథకాలు అందించనున్నారని తెలిపారు. పి4 కార్యక్రమంలో పేదలకు ఆర్థిక సాధికారతకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అంతకు ముందు సంతబొమ్మాళి మండలం వడ్డివాడ క్రాసింగ్ వద్ద లోపల 30 లక్షలతో నిర్మించిన పనులను ప్రారంభించారు. ప్రభుత్వం అన్ని విధాలుగా సాగునీటి వనరులకు ప్రాధాన్యం కల్పించి రైతులకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గరీబుల గెడ్డ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన షట్టర్ గెట్‌ను ఎత్తి సాగునీటిని విడిచిపెట్టారు. గరీబుల గెడ్డ పరిధిలోని వేయి ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జల వనరుల, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## వైసీపీ హయాంలో
# రాష్ట్రం అప్పులపాలు

* చీపురుపల్లి ఎమ్మెల్యే, టీడీపీ సీనియర్ నేత కళా వెంకటరావు

**అరసవల్లి,జూలై 27 (వార్త):** గత వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని పూర్తిగా అప్పులపాలైందని టీడీపీ సీనియర్ నేత, చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు ఆరోపించారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తోందని తెలిపారు. ఆదివారం అరసవల్లిలోని సూర్యనారాయణ స్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడారు. ఏడాది కూటమి పాలనలో రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. అన్ని విధాలా అన్యాయమైపోయిన రాష్ట్రాన్ని మళ్లీ చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమం దిశగా విజయవంతంగా నడిపిస్తున్నారన్నారు. ప్రజలు సంతోషంగా ఉన్నారని, ఇది చూసి ఓర్వలేక వారు వైసీపీ నేతలు విమర్శలు నేతలు చేస్తున్నారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి ఉన్నారు.



## గ్రామాల్లో 'సంకల్పం'

**శ్రీకాకుళం క్రైం, జులై27(వార్త):** శ్రీకాకుళం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. పైడిపు నాయుడు, గార పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గంగరాజు శ్రీకూరం పంచాయితీ లోగాలా నాగరాలపేట గ్రామంలో ఆదివారం సంకల్పం పేరిట అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళా భద్రత, మహిళలపై నేరాలు గురించి, సీసీ కెమెరాలు ను ఆలయాలు, ముఖ్య ప్రదేశాల్లో అమర్చడం, సైబర్ నేరాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రోడ్డు ప్రమాదాలు, ప్రాపర్టీ నేరాలపై వివరించారు. గ్రామాల్లో అనవసరంగా గొడవలు పడవద్దని, శాంతియుతంగా ఉండాలని సూచించారు.



# అబద్ధాల రాయుడు.. చంద్రబాబు

*** కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేతల ధ్వజం**

*** కొనసాగుతున్న బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ**



**మందస, జులై 27(వార్త):** బాబు ష్యూరిటీతో ప్రజలకు మోసం చేశారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. చంద్రబాబునాయుడు అబద్ధాల రాయుడని, ప్రజలను నిలువునా మోసం చేసి అధికారంలోకి వచ్చారని ఆరోపించారు. మందస మండలంలోని భేతాళపురం, కొత్తపల్లి, కొంకడాపుట్టి, సొండిపూడి, బసవసాయి తదితర పంచాయతీలలో బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమం వైకాపా నిర్వహించింది. కూటమి ప్రభుత్వంలో ప్రజలు ఎంత నష్టపోయారో పార్టీ నాయకులు ప్రజలకు వివరించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో ప్రజలు ఎంత మోసానికి గురవుతున్నారో ప్రజలకు తెలిపారు. చంద్రబాబును రీకాల్ చేయాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు మేనిఫెస్టో క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజలు యొక్క మొబైల్ ఫోన్ లో చూపించారు. 2024 ఎన్నికల సమయంలో బాబు ఇచ్చిన అమలు కాని హామీలను ప్రజలకు అందజేయకుండ ప్రజలను బాబు మోసం చేశారని అన్నారు. బాబు మోసపూరిత హామీలు ప్రజలకు వివరించారు. సర్పంచులు మామిడి సింహాద్రి, చిచ్చుల నళినిశ్రీనివాస్, సేనాపతి దివ్య, మజ్జి కుమారచంద్ర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ డొక్కరి దానయ్య, పార్టీ అధ్యక్షుడు దల్లి జానకిరావు, జిల్లా కార్యదర్శి అగ్గున్న సూర్యారావు, సీనియర్ నాయకులు గౌడు కురా, గిన్ని తిరుపతిరెడ్డి మందస మండల పార్టీ నాయకులు శానాపతి కిషోర్ కుమార్, బత్తిని లక్ష్మణ్, కర్రి గోపాలకృష్ణ, చింతాడ గణపతి, సవర నీలకంఠం, పులారి పీతాంబరం, నాగేశ్వర బృందావన్, దున్న హరికృష్ణ, సిందిరి జగన్, మద్దిల రామారావు తదితరులు పాల్గొన్నారు.



## 25వ వార్డులో బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ

**పలాస, జూలై 27 (వార్త):** పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ 25వ వార్డులో బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి అధికారం వచ్చాక ముఖం చాటేసిన చంద్రబాబు నాయుడు తీరుని ఎండగడుతూ ప్రతీ గడపకి వెళ్లి గతంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎలా ఉండేది, ప్రస్తుతం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా ఉండడం వలన రాష్ట్రం ఎలా ఉందో నేతలు వివరిస్తున్నారు. ఆదివారం పలాస మున్సిపాలిటీలో పట్టణ అధ్యక్షులు శిష్టు గోపి అధ్యక్షతన పలాస మున్సిపాలిటీ 25వ వార్డులో బోర చంద్రకళ, భగవతి ఆధ్వర్యంలో ప్రతీ ఇంటికి బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ, రీకాల్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు, నూతన కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు మందసలో బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ

**మందస, జులై 27(వార్త):** మేజర్ పంచాయతీ మందసలో ఈ నెల 28న బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించనున్నట్టు వైకాపా మండల అధ్యక్షుడు దల్లి జానకిరావు, పార్టీ నాయకులు చెప్పారు. పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం సాయంత్రం 4గంటలకు మందస పంచాయతీలో బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా విస్మరిస్తోందన్నారు. దీన్ని ప్రజలకు తెలియజేయాల్సివుందన్నారు. ముఖ్య అతిధిగా మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పాల్గొంటారన్నారు. నియోజకవర్గం పార్టీ పెద్దలు, ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్ లు, మండల అధ్యక్షులు, కార్యవర్గ పెద్దలు, పార్టీ శ్రేణులు, నాయకులు, శ్రేయోభిలాషులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.



## ఏపీపీఎస్సీ శాఖా పరీక్ష డీఆర్వో పర్యవేక్షణ

**శ్రీకాకుళం, జూలై 27(వార్త):** చిలకపాలెం శ్రీ శివానీ ఇంజినీరింగ్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) నిర్వహిస్తున్న డిపార్ట్మెంటల్ పరీక్షల నిర్వహణను జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్ఓ) వెంకటేశ్వరరావు ఆదివారం పర్యవేక్షించారు. జూలై 27 నుంచి ఆగస్టు 1 వరకు రెండు విడతలుగా ఈ పరీక్షలు జరుగుతున్నాయి. శ్రీ శివానీ కళాశాలలో నిర్వహించిన మొదటి రోజు పరీక్షకు మొత్తం 190 మంది అభ్యర్థులకు గాను 163 మంది హాజరయ్యారు. ఈ పర్యవేక్షణలో డిఆర్ఓతో పాటు ఏపీపీఎస్సీ సెక్షన్ ఆఫీసర్ భోగేశ్వరి, పద్మప్రియ, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ జోగారావు కూడా ఉన్నారు. పరీక్షల నిర్వహణ తీరు, అందుబాటులో ఉన్న సాంకేతిక సౌకర్యాలు, పర్యవేక్షణ విధానాలపై డీఆర్ఓ సమీక్షించారు.

## డీఎస్పీ శాంతారావుకు నివాళి



**శ్రీకాకుళం, జూలై 27(వార్త):** తెలంగాణ రాష్ట్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన డీఎస్పీ జల్లు శాంతారావు భౌతికకాయానికి శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి, నరసన్నపేట నియోజకవర్గం శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి ఆదివారం నివాళు లర్పించారు. శాంతారావు స్వస్థలం పాలాకి మండలంలోని డోల గ్రామంలో ఆయన భౌతికకాయాన్ని సందర్శించిన కలెక్టర్,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని వ్యక్తం చేశారు. మృతుడికి భార్య లక్ష్మి, ఇద్దరు కుమారులు ఉన్నారు. వారిని కలెక్టర్ ఓదార్చారు. పోలీసు లాంఛనాలతో డోల గ్రామంలో శాంతారావు అంత్యక్రియలు నిర్వహించగా, అధికారులతో పాటు స్థానికులు, పోలీసు సిబ్బంది పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## దూరవిద్య కోర్సులకు అడ్మిషన్లు ప్రారంభం


**శ్రీకాకుళం, జూలై 27(వార్త):** ఆంధ్రా యూనివర్సిటీ సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్లైన్ ఎడ్యుకేషన్ ద్వారా 2025%-%26 విద్యా సంవత్సరానికి గాను డిగ్రీ, పీజీ కోర్సులలో అడ్మిషన్లకు నోటిఫికేషన్ విడుదలైంది. బిఏ, బికాం, బీఎస్సీ వంటి డిగ్రీ కోర్సులతో పాటు ఎంఏ, ఎంకామ్, ఎంఎస్సీ వంటి పీజీ కోర్సులలో అర్హత కలిగిన విద్యార్థులు సెప్టెంబర్ 15, 2025 లోపు దరఖాస్తు చేసుకోవచ్చునని శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు) ప్రిన్సిపాల్, అధ్యయన కేంద్ర కోఆర్డినేటర్ డా.కె.శ్రీరాములు తెలిపారు. వివరాలు తెలుసుకోవాలనుకునే విద్యార్థులు శ్రీకాకుళంలోని ఏయూ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ అధ్యయన కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక

**శ్రీకాకుళం, జూలై 27(వార్త):** ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక జిల్లా పరిషత్‌లో నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో ఆదివారం వెల్లడించారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ లో వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీదారుల అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం గూర్చి తెలుసుకోవాలంటే 1100 (డబల్ వన్ డబల్ జీరో)కి నేరుగా కాల్ చేయవచ్చని వివరించారు. అర్జీదారులు గమనించి నేడు నిర్వహించే ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పీఏసీఎస్ డైరెక్టర్ పైడికి సన్మానం

**సరుబుజ్జిలి, జులై 27 (వార్త):** సామాన్య జనసైనికుడిగా ప్రయాణం మొదలు పెట్టి జనసేన నాయకుడిగా ఎదిగిన జనసేన పార్టీ నాయకులు పైడి మురళీ మోహన్ కొత్తకోట పీఏసీఎస్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు ఆయనను జనసేన మండల నాయకులు, కార్యకర్తలతో పాటు ఆ పార్టీ నియోజకవర్గ నేత పేడాడ రామ్మోహన్‌నాయుడులు సన్మానించారు.



# రైతుల ఉత్పత్తులు నేరుగా విక్రయించే అవకాశం

*** పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష**

*** కాశీబుగ్గ మూడు రోడ్డు జంక్షన్ వద్ద రైతు బజార్ కోసం స్థల పరిశీలన**

**పలాస, జులై 27 (వార్త):** రైతులు పండించే ఉత్పత్తులు నేరుగా విక్రయించేందుకు అవకాశం ఉంటుందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో రైతు బజారుకు సరైన స్థలం లేక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న విషయం తెలిసిందే. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని రైతు బజార్ ఏర్పాటుకు మూడు రోడ్ల కూడలి సమీపంలో ఉన్న నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని స్థానిక తహశీల్దార్ టి.కళ్యాణ్ చక్రవర్తితో కలిసి ఆదివారం ఎమ్మెల్యే శిరీష పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జంట పట్టణాల్లో తీవ్ర ట్రాఫిక్ వలన రైతు బజార్ కు ప్రత్యేక స్థలాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. రైతులు నేరుగా అమ్ముకునేందుకు అవకాశం వస్తుందని చెప్పారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం రైతు బజారు కోసం సన్నాహాలు చేస్తుందని, ప్రజలు ఇలాంటి అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు. పలాస కాశీబుగ్గ జంట పట్టణాల్లో రైతు బజార్ లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. రైతు బజార్ కోసం పలుమార్లు గత ప్రభుత్వాలు పలు పరిచయం చేశారని, మా ప్రభుత్వ వచ్చిన తర్వాత రైతు బజార్ ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జా బాబురావు, ఏఎంసీ చైర్మన్ మల్ల శ్రీనివాసరావు, పలాస పిఏసిఎస్ అధ్యక్షులు వంకల కూర్మారావ్, టిడిపి నాయకులు బడ్డ నాగరాజు, టంకాల రవిశంకర్ గుప్తా, గాలి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## మంచి నడవడిక, సత్ప్రవర్తనతో మెలగాలి

**శ్రీకాకుళం క్రైం, జులై27(వార్త):** జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లలలో అయా పోలీసు అధికారులు వారి వారి సిబ్బందితో కలిసి ఆయా పోలీసు స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లు, సస్పెక్ట్, నేర చరిత్ర, చెడునడత కలిగిన వ్యక్తులకు ఆదివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎలాంటి నేరాలకు పాల్పడకుండా నేర ప్రవృత్తిని మాని మంచి నడవడికతో, సత్ప్రవర్తనతో మెలగాలని, ఎటువంటి అసాంఘిక కార్యక్రామాలలో పాల్గోవడం చేయరాదని, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అంతేకాకుండా గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణా చేయకుండా మంచిగా ఉండాలని, ప్రతి ఒక్కరు చెడు వ్యసనాలను దూరం చేసుకుని మంచి ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ప్రతి ఒక్కరిపై పోలీస్ వారి నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని,ఎవ్వరైనా ఎక్కడైనా అనవసరపు గొడవలు, ఇతర నేరాలలో పాల్గొంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.



## ఆదిత్యుని సన్నిధిలో కళా వెంకటరావు

**అరసవల్లి, జులై 27 (వార్త):** అరసవల్లి సూర్యనారాయణ స్వామిని చీపురుపల్లి ఎమ్మెల్యే కళా వెంకటరావు ఆదివారం దర్శించుకుని పూజలు చేశారు. వారికి ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ, ఆలయ కార్య నిర్వహణాధికారి ప్రసాద్ స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు, వేద పండితలు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. అనంతరం స్వామి వారి ప్రసాదాలను, చిత్రపటం అందజేశారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి ఉన్నారు. అలాగే కోల్‌కత్తా ఫార్మర్ జెడ్జి అనిల్ కుమార్ వాత్సవ్ దంపతులు.. అరసవల్లి సూర్యనారాయణస్వామిని దర్శించుకున్నారు. ఆదివారం పెద్దఎత్తున భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు తరలివచ్చారు. స్వామి వారికి టికెట్లు రూపేనా రూ.2,22,100, పూజలు మరియు విరాళాల రూపంలో రూ.82,424, ప్రసాదాల రూపంలో రూ1,79,080 ఆదాయం వచ్చిందని ఈవో ప్రసాద్ తెలిపారు.

## అబ్దుల్ కలాం కలలు సాకారం చేద్దాం

**పలాస, జూలై27 (వార్త):** ఏపీజే అబ్దుల్ కలాం కన్న కలలు సాకారం చేద్దామని బిజెపి నాయకులు రామానంద స్వామి అన్నారు. ఆదివారం పలాసలో అబ్దుల్ కలాం వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలాం మృతి చెంది పదేళ్లు గడిచిందని చెప్పారు. ఆయన మార్గంలో నడిచి కలలు సహకారం చేసుకుందామని చెప్పారు. పలాస నియోజకవర్గం బిజెపి నాయకులు ఆదివారం బంక్ ఈశ్వరి ఆలయంలో కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు ఆరిపించారు. ఈసందర్బంగా మైనారిటీ నాయకులు ఫయాజ్ అహ్మద్ మాట్లాడుతూ ఆయన 2002 నుండి 2007 వరకు భారతదేశ అధ్యక్షుడిగా సేవలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కె.రాజు, దుదిష్టి పాత్రో, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.




# చెస్ క్రీడలో ఉన్నత శిఖరాలు చేరుకోవాలి

* శ్రీకాకుళం నగర టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు ఉంగటి రమణమూర్తి
* స్కూల్ ఆఫ్ అకాడమీలో ఉత్సాహంగా ఓపెన్ చెస్ టోర్నీ



**శ్రీకాకుళం, జులై27(వార్త):** శ్రీకాకుళం జిల్లా విద్యార్థులు చెస్ క్రీడలో నైపుణ్యం సాధించి, పోటీల్లో మంచి అవార్డులు గెలుపొంది, ఉన్నత శిఖరాలు చేరుకోవాలని శ్రీకాకుళం నగర టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు ఉంగటి రమణమూర్తి అకాంక్షించారు. శ్రీకాకుళం నగరంలోని ఇలిసిపురం ప్రాంతంలో గల తిలక్‌నగర్‌లో స్కూల్ ఆఫ్ చెస్ ఆకాడమీలో శనివారం సాయంత్రం ఓపెన్ చెస్ పోటీలు ఉత్సాహంగా జరిగాయి. జిల్లాలోని చెస్ క్రీడాకారులు 5 రౌండ్లపాటు జరిగిన చెస్ పోటీలలో అసక్తిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహుమతుల ప్రధానోత్సవంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న శ్రీకాకుళం నగర టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు ఉంగటి రమణమూర్తి మాట్లాడుతూ చదరంగం క్రీడ మేధావుల క్రీడ అని తెలిపారు. అలాంటి క్రీడలో జిల్లా చిన్నారులు పాల్గొని చెస్‌ను నేర్చుకోవడం, పోటీలలో రాణిస్తుండటం అభినందనీయమన్నారు. స్కూల్ ఆఫ్ చెస్ అకాడమీ సంస్థ గడిచిన 16 సంవత్సరాలుగా శ్రీకాకుళం నగరంలో 202 చెస్ టోర్నీలు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. అనంతరం విజేతలకు ట్రోఫీలు, మెడల్స్, బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి దుర్గా ట్యూషన్ సెంటర్ ప్రతినిధులు, స్కూల్ ఆఫ్ చెస్ అకాడమీ చెస్ కోచ్‌లు భేరి చిన్నారావు, కె సాయి నిరంజన్ సింగ్, సీనియర్ చెస్ క్రీడాకారులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## దేశం మెచ్చుకునేలా ఏపీలో పాలన

**శ్రీకాకుళం, జులై27(వార్త):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమ పథకాలను ఇతర రాష్ట్రాల నేతలు చూస్తున్నారని, దేశం మొత్తం మెచ్చుకునేలా నారా చంద్రబాబు పాలన ఉందని, శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా, శ్రీకాకుళంలోని గూనపాలెం వార్డు పరిధిలో ఎమ్మెల్యే గొండు శంకర్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుపరిపాలన తొలిఅడుగుతో నగరంలో ఉన్న సమస్యలను నేరుగా చూస్తున్నానని, త్వరలో వాటిని పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నగర పార్టీ టీడీపీ నేతలు మాదారపు వెంకటేష్, పాండ్రంకి శంకర్ ఇతర నాయకులు, వార్డు ఇన్చార్జ్‌లు, మహిళా నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# అడుగడుగునా గోతులు

* అధ్వానంగా రహదారులు
* పట్టించుకోని పాలకులు
* ప్రమాదాల బారిన ప్రయాణికులు

**ఎల్ఎన్‌పేట/హిరమండలం/కొత్తూరు, జులై 27 (వార్త):** ఎల్ఎన్‌పేట మండలం బొత్తాడసింగి, ఎఫ్‌డిపేట, సరడాం, కొమ్ముపలస, గొట్టిపల్లి గ్రామానికి వెళ్లే రహదారులు అధ్వానంగా ఉన్నాయి. రహదారుల్లో రాళ్లు తేలి పెద్ద పెద్ద గుంతలుగా మారడంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వం హయాం నుంచే ఎన్నో ఫిర్యాదులు చేసినప్పటికీ నేటికీ రహదారి పరిష్కారం అయ్యే పరిస్థితి లేదని స్థానికులు వాపోతున్నారు. కళాశాలకు, పాఠశాలకు సైకిళ్లపై వెళ్లాలంటే నరకయాతన పడాల్సి వస్తోందని విద్యార్థులు వాపోతున్నారు. అలాగే అలికాం-బత్తిలి రోడ్డు కోవిలాం జంక్షన్ వద్ద ఏర్పడిన గుంతల వలన తరచుగా ప్రమా దాలు జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. అలాగే కొత్తూరు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో నాలుగు రోడ్ల జంక్షన్ అధ్వానంగా మారింది. బస్టాండ్‌లోకి వెళ్లే రహదారి గుంతలుగా మారింది. ఈ రహదారిలో ప్రయాణమంటే ప్రయాణికులు హడలిపోతున్నారు. నిత్యం రద్దీగా ఉండే రోడ్డు ఎక్కడికక్కడ గుంతలు పడడంతో నీటితో నిండి ఉంటుంది. రాత్రివేళ ఈ రోడ్డులో ప్రయాణించేవారు ఈ గోతుల్లో పడి గాయాలపాల వుతున్నారు. ఈ గుంతలు పూడ్చాలని పలుమార్లు స్థానికులు అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకునే వారు కరువయ్యారన్న విమర్శలు ఉన్నాయి.













జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## నేడు లొహరిబందలో మంత్రి, ఎంఎల్ఏ పర్యటన

**మందస, జూలై 27(వార్త):** మందస మండలంలోని లొహరిబంద గ్రామ పంచాయతీలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, పలాస శాసనసభ్యురాలు గౌతు శిరీష సోమవారం పర్యటించనున్నారని తెలుగుదేశం పార్టీ మందస మండల అధ్యక్షుడు భావన దుర్యోధన చెప్పారు. సోమవారం మధ్యాహ్నం 2.30గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ గల రెండు బీటీ రోడ్లు ప్రారంభోత్సవం చేస్తారని, అనంతరం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## 30న సీపీఎం కార్యదర్శి శ్రీనివాసరావు పర్యటన

**మందస, జూలై 27(వార్త):** పలాస నియోజకవర్గంలోని కార్గో ఎయిర్ పోర్ట్ ప్రభావిత గ్రామాల్లో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు ఈ నెల 30న పర్యటించనున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు చెప్పారు. కార్గో ఎయిర్ పోర్ట్‌కు వ్యతిరేకంగా, బలవంతపు భూసేకరణ ఆపాలని కోరుతూ పర్యటన జరుగుతుందన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# గిరిజనుల భూముల్లో పంటలు ధ్వంసం

*** గిరిజనేతరులు చేశారని గిరిజనుల ఆవేదన**

*** న్యాయం చేయాలని అధికారులకు విన్నపం**



**మందస, జూలై 27(వార్త):** మందస మండలంలోని కొంకడాపుట్టి పంచాయితీ, కిల్లోయికొత్తవీధి గ్రామానికి చెందిన గిరిజనుల భూముల మీద కొందరు స్థానికుల సహాయంతో దౌర్జన్యంగా జేసీబీతో రహదారి నిర్మించారని బాధిత గిరిజనులు ఆరోపించారు. గిరిజనులంటే అలుసుగా చూసి, దౌర్జన్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య గిరిజన నాయకులకు తెలియడంతో పలాస, మందస మండలాల చెందిన సంఘ నాయకులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. కనీసం భూమి యజమానులకు తెలియజేయకుండా రహదారిని వేశారని, ఇది అన్యాయమని వారు ధ్వజమెత్తారు. గిరిజనులు పెంచిన జీడి, మామిడి, టేకు, చింత చెట్లు పాడై పోయాయన్నారు. గిరిజన ప్రాంతంలో వచ్చి, దౌర్జన్యంగా గిరిజనుల భూములపై వచ్చిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వీరిపై ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు. పాడైన చెట్లకు నష్టపరిహారం చెల్లించాలి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఏఈఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సవర జగన్నాయకులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ సవర రామారావు, మందస ఆదివాసీ వికాస్ పరిషత్ అధ్యక్షుడు సవర జగన్, సలహాదారుడు ఎం.డొంబురు, సవర సోమలయ్య, సవర గణేష్, సవర విజయ్, సవర కిరణ్, పలాస ఆదివాసీ వికాస్ పరిషత్ అధ్యక్షుడు సవర మోహనరావు, బాధిత గిరిజనులు రాజు, రమణమ్మ, బోడయ్య, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



## బదిలీ ఉద్యోగులకు సన్మానం

**మందస, జూలై 27(వార్త):** మందస మండలంలోని బిన్నలమదనాపురం గ్రామం, పరిధిలో పని చేసి, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు ఉమాపతి, ప్రేమ్ కుమార్ అదే గ్రామంలో పని చేసిన సచివాలయ ఉద్యోగులు పంచాయితీ సెక్రటరీ గంగస్వప్న, జీవన్ రావు, అగ్రికల్చరల్ అసిస్టెంట్‌గా పని చేసిన ప్రేమ్ కుమార్, విద్యా, సంక్షేమ సెక్రటరీగా పనిచేసిన ప్రవీణ్ కుమార్, ఇంజనీర్ అసిస్టెంట్‌గా పని చేసిన స్వాతిలను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. వారి సేవలను కొనియాడారు. కార్యక్రమానికి పంచాయతీ సర్పంచ్ మార్పు భవాని కృష్ణమూర్తి అధ్యక్షత వహించగా, గ్రామ పెద్దలు మార్పు మాధవరావు, విక్రమ్, మన్మధరావు, మధుసూదన్, ఉపాధ్యాయులు జగన్మోహన్, ధనుంజయరావు, మహిళలు, పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వసపలో ఇసుక అక్రమ తవ్వకాల పరిశీలన



**కొత్తూరు, జూలై 27 (వార్త):** వైఎస్సార్‌సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి కొత్తూరు మండలం వసప గ్రామంలో జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలపై ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక నాయకులతో కలిసి ఆమె ఆ ప్రాంతాన్ని సందర్శించి, అక్రమ తవ్వకాల పరిస్థితిని స్వయంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నదిలో అక్రమంగా తవ్వకాలు జరగడం, అలాగే నది మధ్యలో అడ్డుకట్టలు వేయడం వలన ప్రవాహ దిశ మారుతున్నదని పేర్కొన్నారు. దీని ఫలితంగా సమీప గ్రామాలకు వరద ముప్పు పెరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. నదిలో తవ్వకాలు చేయడంతో చుట్టుపక్కల రైతుల పొలాలు, రహదారులకు నష్టం జరుగుతోందని, రైతుల పొలాల మీదుగా రహదారులు వేసి తవ్వకాలు చేస్తున్నారని ఆమె ఆరోపించారు. ఈ అక్రమ ఇసుక తవ్వకాలను తక్షణమే ఆపేందుకు చర్యలు తీసుకోవాలని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు ముప్పుగా మారే ఈ చర్యలపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు మండల వైస్సార్సీపీ కన్వీనర్ గండివలస ఆనంద్, మండల ఎంపీపీ సవర సావిత్రి, చింతాడ సూర్యనారాయణ, వనుము లక్ష్మినారాయణ, ధర్మ, దాసుబాబు, వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

## తాపీమేస్త్రి కుటుంబానికి ఆర్థిక సాయం



**మందస, జూలై 27(వార్త):** మందస మండలంలోని అంబుగాం గ్రామానికి చెందిన గుజ్జల లోకేష్ తాపీ మేస్త్రిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో ఆయన 15 రోజులుగా శ్రీకాకుళం మెడికవర్ హాస్పటల్లో చికిత్స తీసుకుంటున్నాడు. ఇప్పటికే వైద్యానికి రూ.5లక్షలకు పైగా ఖర్చు చేయడం జరిగింది. విషయం తెలుసుకున్న సిక్కోలు ఉద్దానం సేవా సమితి ఆధ్వర్యంలో 10,000రూపాయలను ఆర్థిక సహాయంగా లోకేశ్ కుటుంబానికి అందజేశారు. పూర్తిస్థాయి ట్రీట్మెంట్ కు ఎంత అవుతుందో తెలియడం లేదని, పేదరికంతో బాధ పడుతున్న కుటుంబం కావడంతో దాతలు కూడా సహాయం సమితి ప్రతినిధులు కోరారు. కార్యక్రమములో సేవా సమితి సభ్యులు తలగాన రాజశేఖర్, బత్తిని తారక్, హేమంత్, సోమేశ్. చందు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర నేతలకు అత్యున్నత గౌరవం

*** ఎమ్మెల్యే ఎంజీఆర్**

**పాతపట్నం: జూలై 27 (వార్త):** ఉత్తరాంధ్ర నుంచి అశోక్ గజపతి రాజుకి గోవా గవర్నర్‌గా పదవి రావడం, కింజరాపు రామ్మోహన్ నాయుడుని కేంద్ర విమానాయాన మంత్రిని చేయడం, సామాన్య కుటుంబం నుండి వచ్చిన సాధారణ కార్యకర్త కలిశెట్టి అప్పలనాయుడుని ప్రాధాన్యతనిచ్చి ఎంపిగా చేయడం తెలుగుదేశం పార్టీకే సాధ్యమని పాతపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. ఆదివారం క్యాంపు కార్యాలయం లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర పరిశ్రమల అభివృద్ధి కోసం ఉత్తరాంధ్ర సుజుల స్రవంతి పథకానికి నిధులు కేటాయించింది.. ఈ కూటమి ప్రభుత్వమని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సారాథ్యంలో ఉత్తరాంధ్ర నేతలకు అత్యున్నత గౌరవం దక్కిందని కొనియాడారు. ఉత్తరాంధ్రాను అభివృద్ధి చేయడంలోనే కాదు ఇక్కడ నాయకులకు ప్రాధాన్యత ఇవ్వడంలో కూడా తెలుగుదేశం పార్టీ ముందుంటుందన్న విషయం మరోసారి స్పష్టమైందని అన్నారు. అశోక్ గజపతిరాజుకు గవర్నర్ పదవి రావడం ఉత్తరాంధ్ర ప్రజలకు గర్వకారణమన్నారు. ఉత్తరాంధ్రలో విద్యాసంస్థల స్థాపనకు ఆలయాలకు వేలాది ఎకరాలను ధారదత్తం చేసిన అశోక్ గజపతి రాజుని గత వైసిపి ప్రభుత్వం మానసిక క్షోభకు గురిచేసిందని గుర్తుచేసారు. గత టిడిపి ప్రభుత్వం తీసుకొచ్చిన పరిశ్రమలను కూడా ఉత్తరాంధ్ర నుంచి జగన్ రెడ్డి అండ్ ముఠా తరిమేసిందని విమర్శించారు. నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు టిసిఎస్, కాగ్నిజెంట్, గూగుల్ డేటా సెంటర్లను విశాఖకు తరలివస్తున్నాయని తెలిపారు. ఉత్తరాంధ్ర పరిశ్రమల అభివృద్ధి కోసం ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకానికి నిధులు కేటాయించారు.ఇది ఉత్తరాంధ్ర జిల్లాలపై ఉత్తరాంధ్ర ప్రజలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చూపిస్తున్న ఆదరణ అభిమానానికి నిదర్శమని కొనియాడారు. ఈ సమావేశంలో ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.




## మొక్కలు నాటిన అభివృద్ధి కమిటీ నాయకులు



**మందస, జూలై 27(వార్త):** మందస పట్టణంలో మందస అభివృద్ధి కమిటీ నాయకులు మొక్కలు నాటారు. మందస పంచాయతీలో ఇప్పటికే డివైడర్లతో పాటు సెంటర్ లైటింగ్ ఏర్పాటు జరిగింది. ఈ తరుణంలో డివైడర్ల మధ్యలో మొక్కలు నాటి మందసలో పచ్చదనం, చల్లదనం తీసుకురావడానికి మొక్కలు నాటడం జరుగుతోంది. మొక్కలు నాటడమే కాకుండా వాటిని పశువులు తినకుండా ఉండడానికి రక్షణ కూడా కల్పించారు. ముందుగా ప్రొఫెసర్ పట్నాల మోహనరావు ఆచారి చేతుల మీదుగా మొక్కలను నాటే కార్యక్రమం జరుగగా, అనంతరం మందస అభివృద్ధి కమిటీ నాయకుల చేతుల మీదుగా మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ నాయకులు వడ్డి చంద్రశేఖరం, గిన్ని తిరుపతిరెడ్డి, శానాపతి కిషోర్ కుమార్, చెరుకుపల్లి లక్ష్మణమూర్తి, ప్రభాకర్ పట్నాయిక్, ఇప్పిలి కేశవరావు(చిట్టి), శిస్టు సోమనాథ్, మల్లారెడ్డి రాజు, ప్రసాద్, కుప్పాయి గోపాలరావు, గ్రామపెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546